# డీఎస్సీ కటాఫ్‌పై విశ్లేషణ

**గత నెలలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సబ్జెక్టులలో దాదాపు 4 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంతో పోల్చితే పోటీ తగ్గినప్పటికీ.. ఈ సారి డీఎస్సీలో చోటు చేసు కున్న మార్పుల ఫలితంగా ఎన్ని మార్కులు వస్తే.. టీచర్ పోస్టు సాధించవచ్చు? అనే సందేహం లక్షలాది మంది అభ్యర్థుల్లో నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో వివిధ సబ్జెక్టుల్లో.. ప్రశ్నల సరళి.. టెట్ వెయిటేజీతో కలిపి సాధించాల్సిన మార్కులు తదితర అంశాలపై ఫోకస్...**

డీఎస్సీలో జీకే అండ్ కరెంట్ అఫైర్స్, విద్యా దృక్పథాలు, కంటెంట్, మెథడాలజీ అనే విభాగాల నుంచి ప్రశ్నలు వచ్చాయి. గతంలో 100 మార్కులకు నిర్వహిస్తే.. టెట్‌కు 20 శాతం వెయిటేజీ కల్పిస్తున్న నేపథ్యంలో ఈ సారి డీఎస్సీని 80 మార్కులకే పరిమితం చేశారు. డీఎస్సీలో సాధించిన మార్కులు, టెట్ వెయిటేజీ ఆధారంగా పోస్టింగ్ ఖరారు చేస్తారు.

## స్కూల్ అసిస్టెంట్ – బయాలజీ

**జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** ఈ విభాగంలో 20 ప్రశ్నలు (10 మార్కులు) వచ్చాయి. ఇందులో కరెంట్ అఫైర్స్ నుంచి 6 ప్రశ్నలు.. 3 మార్కులకు ఇచ్చారు. మిగతా 14 ప్రశ్నలు (7 మార్కులు) స్టాండర్డ్ జీకే నుంచి వచ్చాయి. ఈ విభాగంలో 7 మార్కులు సాధించవచ్చు.

**విద్యా దృక్పథాలు:** ఈ విభాగంలో ప్రామాణికంగా ఐదు పాఠ్యాంశాలున్నా అత్యధికంగా 'వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధిత అంశాలు' అనే పాఠ్యాంశం నుంచి 10 ప్రశ్నలు వచ్చాయి. ఈ విభాగంలో 7 మార్కులు సాధించవచ్చు.

**కంటెంట్:** ఈ సబ్జెక్ట్‌లో అడిగిన ప్రశ్నలన్నీ అభ్యర్థిలోని అప్లికేషన్ స్కిల్‌ను పరీక్షించే విధంగా ఉన్నాయి. అత్యధికంగా బోటనీ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చాయి. జువాలజీ సబ్జెక్ట్‌కు మాత్రం ప్రాథమిక స్థాయి లోనే ప్రాధాన్యత లభించింది. ఇందులో 36–38 మార్కులు స్కోర్ చేయవచ్చు.

**మెథడాలజీ:** కంటెంట్‌తో పోల్చినప్పుడు..మెథడాలజీ విభాగం సులువుగా ఉందని చెప్పొచ్చు. ఇందులో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి 16 మార్కులకుగాను 14 మార్కులు సాధించవచ్చు.

ఈ సబ్జెక్ట్‌లో టెట్ వెయిటేజీతో కలిపి 75 కంటే ఎక్కువ మార్కులు సాధిస్తే పోటీలో ఉన్నట్లే.

## స్కూల్ అసిస్టెంట్ – మ్యాథమెటిక్స్

**జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** ఈ విభాగంలో 20 ప్రశ్నలు (10 మార్కులు) వచ్చాయి. ఇందులో కరెంట్ అఫైర్స్ నుంచి 6 ప్రశ్నలు.. 3 మార్కులకు ఇచ్చారు. మిగతా 14 ప్రశ్నలు (7 మార్కులు) స్టాక్ జీకే నుంచి వచ్చాయి. ఈ విభాగంలో 7 మార్కులు సాధించవచ్చు.

**విద్యా దృక్పథాలు:** ఈ విభాగంలో 'వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధిత అంశాలు' అనే పాఠ్యాంశం నుంచి 10 ప్రశ్నలు (5 మార్కులు) వచ్చాయి. ఇందులో ఆర్‌టీఈ (RTE)-2009 అధ్యాయానికి సంబంధించి 2 ప్రశ్నలు మాత్రమే ఇచ్చారు. ఈ విభాగంలో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి 8 మార్కులు సాధించవచ్చు.

**కంటెంట్:** ఈ విభాగంలో ప్రాథమిక స్థాయి సిలబస్‌ను ఆధారం చేసుకుని ఇంటర్ స్థాయిలో 34ప్రశ్నలు ఇచ్చారు. వైశ్లేషిక రేఖా గణితం, బహుపదులు, త్రికోణమితి నుంచి ప్రశ్నలు అడిగారు. ఇందులో సామర్థ్యాన్ని బట్టి 39 మార్కులు సాధించవచ్చు.

**మెథడాలజీ:** ఈ విభాగంలోఅత్యధికంగా బోధనా పద్ధతుల నుంచి 6 ప్రశ్నలు ఇచ్చారు. ఇందులోని మొత్తం 16 మార్కులకుగాను 13 మార్కులు స్కోర్ చేయవచ్చు.

ఈ పేపర్‌లో టెట్ వెయిటేజీతో కలిపి 77 మార్కులుపైగా సాధిస్తే పోటీలో ఉన్నట్లే.

## స్కూల్ అసిస్టెంట్ – తెలుగు

**జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** ఈ విభాగంలో 20 ప్రశ్నలు(10 మార్కులు) వచ్చాయి. ఇందులో కరెంట్ అఫైర్స్ నుంచి 6 ప్రశ్నలు.. 3 మార్కులకు ఇచ్చారు. మిగతా 14 ప్రశ్నలు (7 మార్కులు) స్టాక్ జీకే నుంచి వచ్చాయి. ఈ విభాగంలో $7^{1}/_{2}$ మార్కులు సాధించవచ్చు.

**విద్యా దృక్పథాలు:** ఈ విభాగంలోఅత్యధికంగా 'వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధిత అంశాలు' అనే పాఠ్యాంశం నుంచి 9 ప్రశ్నలు ($4^{1}/_{2}$ మార్కులు) వచ్చాయి. ఈ విభాగంలో $7^{1}/_{2}$ మార్కులు సాధించవచ్చు.

**కంటెంట్:** ఈ సబ్జెక్ట్‌లో.. తెలుగు సాహితీ చరిత్ర నుంచి అత్యధికంగా 25 ప్రశ్నలు ఇచ్చారు. ప్రశ్నల సరళి, అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి 38 మార్కులు సాధించవచ్చు.

**మెథడాలజీ:** ఈ విభాగంలో ప్రశ్నలు అభ్యర్థుల ప్రిపరేషన్ స్థాయికి అనుగుణంగానే ఉన్నాయి. ఇందులో 16 మార్కులకుగాను 13 మార్కులు స్కోర్ చేయవచ్చు. మొత్తం మీద ఈ సబ్జెక్ట్‌లో సిలబస్‌లోని ప్రతి అంశాన్ని ప్రశ్నల రూపంలో ఇచ్చారు.

ఈ సబ్జెక్ట్‌లో టెట్ వెయిటేజీతో కలిపి 78 కంటే ఎక్కువ మార్కులు స్కోర్ చేసే అవకాశం ఉంది.

## స్కూల్ అసిస్టెంట్ – ఇంగ్లిష్

**జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** ఈ విభాగంలో 20 ప్రశ్నలు (10 మార్కులు) వచ్చాయి. ఇందులో కరెంట్ అఫైర్స్ నుంచి 6 ప్రశ్నలు..3 మార్కులకు ఇచ్చారు. మిగతా 14 ప్రశ్నలు (7 మార్కులు) స్టాక్ జీకే నుంచి వచ్చాయి. ఈ విభాగంలో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి $7\ ^{1}/_{2}$ మార్కులు సాధించవచ్చు.

SAKSHI

**విద్యా దృక్పథాలు:** ఈ విభాగంలో 'వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధిత అంశాలు' అనే పాఠ్యాంశం నుంచి 9 ప్రశ్నలు ($4^1/_2$ మార్కులు) వచ్చాయి. ఇందులో $7^1/_2$ మార్కులు సాధించవచ్చు. జీకే, విద్యా దృక్పథాలు సబ్జెక్టులలోని ప్రశ్నలు ఇంగ్లిష్‌తోపాటు తెలుగు మాధ్యమంలో కూడా ఇస్తే అభ్యర్థులు ఎక్కువ స్కోర్ చేసే అవకాశం ఉండేది.

**కంటెంట్:** ఈ సబ్జెక్ట్‌లో గ్రామర్ విభాగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. క్లాజెస్ (Clauses) నుంచి 7 ప్రశ్నలు వచ్చాయి. పార్ట్స్ ఆఫ్ స్పీచ్ నుంచి 2 ప్రశ్నలు మాత్రమే అడిగినప్పటికీ.. వీటికి ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చింది. కంటెంట్‌లో Oliver Goldsmith, The Death Of A Mad Dog Poem నుంచి 6 ప్రశ్నలు అడిగారు. గ్రామర్ ప్రశ్నలు అప్లికేషన్ పద్ధతిలో ఉన్నాయి. ఇందులో 44 మార్కులకు గాను 38కి పైగా మార్కులు స్కోర్ చేయవచ్చు.

**మెథడాలజీ:** ఈ విభాగంలో ప్రశ్నలు సాధారణ, కఠిన స్థాయిల సమ్మిళితంగా ఉన్నాయి. ఇందులో 16 మార్కులకుగాను 12 మార్కులు స్కోర్ చేసే అవకాశం ఉంది.

ఈ సబ్జెక్ట్‌లో టెట్ వెయిటేజీతో కలిపి 76 కంటే ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

## స్కూల్ అసిస్టెంట్ – సోషల్ స్టడీస్

**జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** ఇందులో 20 ప్రశ్నలు (10 మార్కులు) వచ్చాయి. వీటిలో కరెంట్ అఫైర్స్ నుంచి 6 ప్రశ్నలు..3 మార్కులకు ఇచ్చారు. మిగతా 14 ప్రశ్నలు (7 మార్కులు) స్టాక్ జీకే నుంచి వచ్చాయి. ఈ విభాగంలో 7 మార్కులు సాధించవచ్చు.

**విద్యా దృక్పథాలు:** డీఎస్సీలో మొదటి సారిగా ఈ విభాగాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ప్రధాన విభాగాలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదు. ఈ విభాగంలో అత్యధికంగా 'వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధిత అంశాలు' అనే పాఠ్యాంశం నుంచి 10 ప్రశ్నలు (5 మార్కులు) వచ్చాయి. ఈ విభాగంలో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి 8 మార్కులు సాధించవచ్చు.

**కంటెంట్:** ఈ విభాగంలో ప్రశ్నలు మెమొరీ బేస్డ్‌గా విశ్లేషణాత్మకంగా ఉన్నాయి. ఇందులో జాగ్రఫీ, సివిక్స్, ఎకనామిక్స్, హిస్టరీ విభాగాల నుంచి ప్రశ్నలు వచ్చాయి. జాగ్రఫీలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ స్థాయి వరకు అన్ని తరగతులకు ప్రాధాన్యతనిస్తూ 29 ప్రశ్నలు ఇచ్చారు. ప్రపంచ భూగోళ శాస్త్రానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఏపీ జాగ్రఫీ నుంచి తక్కువ ప్రశ్నలు వచ్చాయి. ఇందులో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి 13 మార్కులు స్కోర్ చేయవచ్చు. హిస్టరీ నుంచి 15 మార్కులకు 30 ప్రశ్నలు ఇచ్చారు. భారతదేశ చరిత్రకు ప్రాధాన్యతనిస్తూ.. 6, 8,10 తరగతుల నుంచి ప్రశ్నలు అడిగారు. ఇందులో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి 14 మార్కులు స్కోర్ చేయవచ్చు. సివిక్స్‌లో $7^1/_2$ మార్కులకు ప్రశ్నలు వచ్చాయి. భారత రాజ్యాంగంపై అత్యధికంగా ప్రశ్నలు ఇచ్చారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్

SAKSHI

స్థాయి వరకు ప్రశ్నలు వచ్చాయి. ఇందులో అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి $6^1/_2$ మార్కులు స్కోర్ చేయవచ్చు. ఎకనామిక్స్‌లో 7 మార్కులకు ప్రశ్నలు ఇచ్చారు. ఇంటర్మీడియెట్ స్థాయి కంటే 9,10 తరగతుల నుంచి ప్రశ్నలు వచ్చాయి. ఇందులో 6 మార్కులు సాధించవచ్చు.

**మెథడాలజీ:** ఈ విభాగంలో బోధనోపకరణాలు అనే పాఠ్యాంశం నుంచి అత్యధికంగా ప్రశ్నలు వచ్చాయి. ప్రశ్నల సరళి, అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి ఇందులో మొత్తం 16 మార్కులకుగాను 14 మార్కులు స్కోర్ చేసే అవకాశం ఉంది.

ఈ సబ్జెక్ట్‌లో టెట్ వెయిటేజీతో కలిపి 78.5 మార్కులుపైగా స్కోర్ చేస్తే పోటీలో ఉన్నట్లు భావించవచ్చు.

## ఎస్‌జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్)

**జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** ఈ విభాగంలో 20 ప్రశ్నలు(10 మార్కులు) వచ్చాయి. ఇందులో కరెంట్ అఫైర్స్ నుంచి 8 ప్రశ్నలు.. 4 మార్కులకు ఇచ్చారు. మిగతా 12 ప్రశ్నలు (6 మార్కులు) స్టాక్ జీకే నుంచి వచ్చాయి. ఈ విభాగంలో 6 మార్కులు సాధించవచ్చు.

**విద్యా దృక్పథాలు:** ఈ విభాగంలోనోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రతి పాఠ్యాంశానికి సమాన ప్రాతినిధ్యం ఇస్తూ అన్ని పాఠ్యాంశాల నుంచి ప్రశ్నలు అడిగారు. ఈ విభా గంలో 7 మార్కులు సాధించే అవకాశం ఉంది.

**కంటెంట్:** ఈ విభాగంలో సైన్స్, మ్యాథమెటిక్స్, సోషల్ స్టడీస్, తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులను చేర్చారు. ఇందులో ఫిజికల్ సైన్స్, ఇంగ్లిష్, విద్యా దృక్పథాలను అభ్యర్థి సామర్థ్యాన్ని మించి ప్రశ్నలు ఇచ్చారు. ఇందులో సామర్థ్యాన్ని బట్టి 45 మార్కుల (90 ప్రశ్నలు)కుగాను 32-36 మార్కులు స్కోర్ చేయవచ్చు.

**మెథడాలజీ:** ఇందులో తెలుగు, ఇంగ్లిష్, సైన్స్, సోషల్, మ్యాథమెటిక్స్ మెథడాలజీలకు ఒక్కొక్క సబ్జెక్ట్‌కు 3 మార్కుల చొప్పున 15 మార్కులు కేటాయించారు. ప్రశ్నల సరళిని బట్టి 8-10 మార్కులు సాధించ వచ్చు.

ఈ పేపర్‌లో ప్రశ్నల సరళి, అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి టెట్ వెయిటేజీతో కలిపి 69-72 మార్కులు సాధిస్తే పోటీలో ఉన్నట్లు భావించవచ్చు.